**గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము**
భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

ANGRAU

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 15-03-2024**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2024-03-15 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2024-03-16 | 2024-03-17 | 2024-03-18 | 2024-03-19 | 2024-03-20 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 0.0 | 0.0 | 0.0 | 0.0 | 0.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 37.7 | 38.0 | 37.4 | 37.3 | 37.2 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 23.7 | 24.0 | 23.8 | 23.6 | 24.2 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 77 | 76 | 77 | 79 | 76 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 38 | 42 | 40 | 37 | 35 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 10 | 10 | 10 | 10 | 10 |
| గాలి దిశ (డిగ్రీ) | 230 | 220 | 200 | 170 | 200 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 4 | 3 | 4 | 3 | 4 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై వుండి గరిష్ఠ ఉష్ణోగ్రత 37-38 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 23-24 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

కాయ దశలో ఉన్న వేరుశనగ పొలాల్లో అడవి పందులు నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా ఎకొడాన్ వంటి రసాయనాలను, పంది కొవ్వును, సల్ఫర్ పొడిని రక్షణ కంచెకు పూసి రాత్రి పూట టపాకాయలను పేల్చాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

టమోటలో సూది పురుగు నివారణగా ఎకరాకు 10 చొ.న లింగాకర్షక బుట్టలను అమర్చుకోవాలి. పురుగు ఉధృతి ఎక్కువగా వుంటే కొరాజన్ 0.4 మి.లీ. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • ప్రస్తుతం వాతావరణం వేరుశనగలో ఆకుమచ్చ ఆశించేందుకు అనువుగా వుంది. నివారణగా ఎకరాకు ప్రొపికొనజోల్ 1 మి.లీ./లీ (లేక) హెక్సాకోనజోల్ 2 మి.లీ./ లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |
| వరి | • ప్రస్తుతం వరిలో ఆకుముడుత ఆశించే అవకాశం వుంది. నివారణకు క్లోరిపైరిఫాస్ @ 2.5 మి.లీ. (లేదా) ప్రొఫెనోఫాస్ 2 మి.లీ. /లీ. నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. • ప్రస్తుత వాతావరణంలో వరిలో కాండం కుళ్ళు ఆశించే అవకాశం వుంది. నివారణకు టిల్ట్ @ 1 మి.లీ./లీ. (లేక) టెబుకోనజోల్ @ 1.5 మి.లీ. నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| గింజెల్లి | • ప్రస్తుత వాతావరణంలో నువ్వులలో ఆకుముడుత ఆశించే అవకాశం వుంది. నివారణగా మోనోక్రోటోఫాస్ @ 1.6 మి.లీ. (లేక) క్వినాల్ఫాస్ @ 2 మి.లీ. /లీ. నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| మిరప | • ప్రస్తుతం మిరప పంటలో పైముడుత మరియు లోముడుత ఆశించే అవకాశం వుంది. నివారణగా ఫాసలోన్ (జోలోన్) 3 మి.లి. (లేక) డైఫెంతియురాన్ 1 గ్రా. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |
| మావిడి | • ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు మామిడి పంటలో తేనెమంచు పురుగులు మరియు పక్షి కన్ను తెగులు ఆశించి నష్టపరిచే అవకాశం ఉంది. నివారణగా ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ. + కార్బండిజెమ్ 1 గ్రా. (లేక) థయోఫినేట్ మిథైల్ 1 గ్రా./లీ. నీటికి చొ.న పిచికారి చేసుకోవాలి. • ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు పిందె రాలుట అధికంగా ఉన్నట్లయితే నివారణగా ప్లానోఫిక్స్ 1 మి.లీ./ లీ. నీటికి చొ.న కలిపి మొగ్గ మరియు పూతపై పిచికారి చేసుకోవాలి. • ఉష్ణోగ్రతలు పెరుగుతూ ఉన్నందున 15 రోజుల వ్యవధిలో రెండు సార్లు తోటలకి నీరు పెట్టాలి. దీని వలన పిందె పెరుగుదల బాగా వుండి పిందె రాలుట తగ్గుతుంది. |
| వంకాయలు | • ప్రస్తుత వాతావరణంలో కూరగాయ పంటలలో రసం పీల్చు పురుగులు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణకు డైమితోయేట్ 2.5 మి.లీ./లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. |

## కోళ్లు ప్రత్యేక సలహా:

| కోళ్లు | కోళ్లు ప్రత్యేక సలహా |
|---|---|
| చికెన్ | • అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్నందున ఉష్ణోగ్రతలను నియంత్రించేలా షెడ్లలో స్ప్రింక్లర్లను అమర్చి ఉష్ణోగ్రతలు పెరగకుండా చూడాలి. • షెడ్లపై కొబ్బరి మట్టల వంటి వృక్ష సంబంధ వ్యర్థాలతో కప్పాలి. • అన్ని వయసుల కోళ్ళకు చల్లటి త్రాగు నీరు అందుబాటులో ఉంచి గాలి, వెలుతురు ప్రసరించేల జాగ్రత్త వహించాలి. షెడ్లలో అమ్మోనియా వాసన రాకుండా ఫ్యాన్లు మరియు కూలర్లు అమర్చి చల్లని సమయాల్లో ఆహారాన్ని అందించాలి |